క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయం



కోరుకొల్లులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మంతెన యోగేంద్రకుమార్ బాబు

పాలకోడేరు: ప్రజా సంక్షేమ పాలన, సుపరిపాలన అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తణుకు నియోజకవర్గ పరిశీలకులు మంతెన యోగీంద్రకుమార్‌బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్షాలు గెలిస్తే సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేస్తారని అన్నారు. జగనన్న గ్రామాలోనే రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, నిర్మించి, పరిపాలన మన ఇంటి ముంగిటకే తెప్పించారని తెలిపారు. రేషన్ బియ్యం పింఛన్ సొమ్మును ఇంటికే పంపించారని కొనియాడారు. ఇలాంటి పాలన దేశంలో ఏ ముఖ్యమంత్రి అందజేయలేదన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్నను ఆశీర్వదించండి



చెరుకువాడలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ సాంబశివరావు, వైఎస్సార్ సీపీ నాయకులు

ఉండి: బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్దే పరమావధిగా పాలన సాగించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, చెరుకువాడ గ్రామ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు అన్నారు. శుక్రవారం గ్రామంలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజుకు, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలకు మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసి తీర్పు కోసం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. కానీ చంద్రబాబు మాత్రం గతంలో 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలను మోసం చేసి స్కాములు,స్కీములతో రాష్ట్రాన్ని దోచుకుని ప్రజల ముందుకు వస్తున్నారని అన్నారు.

యువతకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం



ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో కంప్యూటర్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

భీమవరం: కంప్యూటర్ పరిజ్ఞానంపై ప్రతి ఒక్కర అవగాహన పెంచుకోవాలని భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.వి మురళీకృష్ణంరాజు అన్నారు. కళాశాలలో యువతకు ఫండమెంటల్ సాఫ్ కంప్యూటర్ అండ్ టూల్స్ అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించిన ఉచిత శిక్షణ ముగింపు సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎస్ఈ హెడ్ వి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ తమ కళాశాలలో వివిధ విభాగాలు ఆధ్వర్యంలో వేసవిలో సమాజానికి సేవలు అందజేయాలనే ఉద్దేశ్యంతో పలు విభాగాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ఎక్కువ రోజులు ఇటువంటి శిక్షణ అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్‌కె కామేశ్వరరావు, కె దుర్గాభవాని, సీహెచ్ రామినాయుడు పాల్గొన్నారు.

ఘనంగా అతిరాత్ర మహాయాగ శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం పట్టణ పురవీధుల్లో అతిరాత్ర మహాయాగ శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. డిఎన్నార్ కళాశాల గన్నాబత్తుల క్రీడా స్థలం నుంచి శ్రీరాంపురం రోడ్డులోని కనకదుర్గమ్మ దేవస్థానం, అడ్డవంతెన రోడ్డు మీదుగా హరినామ స్మరణతో శోభాయాత్ర వైభవంగా సాగింది. ప్రధాన కూడళ్లలో 100 మంది మహిళా చిన్నారులచే నిర్వహించిన కోలాట ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఎన్ ఆర్ కళాశాల జాయింట్ సెక్రటరీ కూనపరాజు రామకృష్ణంరాజు, వైస్ ప్రిన్సిపాల్ కే సోమరాజు, చెరుకువాడ రంగసాయి, నరసింహరాజు నరహరి శెట్టి కృష్ణ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి బాధ్యతగా పనిచేశా

- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా..
- 58 నెలల కాలంలో భీమవరాన్ని అభివృద్ధి చేశాను
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



మోటర్ సైకిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): నియోజకవర్గ అభివృద్ధికి ఐదేళ్ల పాటు బాధ్యతగా పనిచేశానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన మోటర్ సైకిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నేటి వరకు నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఉన్నానని కరోనాలో సైతం కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవలను అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా భీమవరం నియోజకవర్గంలో 2004 నుంచి 2009 వరకు, 2019 నుంచి 2024 వరకు నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులు ఒక ల్యాండ్ మార్క్‌గా కనిపిస్తాయన్నారు. అభివృద్దే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయడం వల్లే భీమవరం ప్రజలు తనకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అంజిబాబు పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసి భీమవరం నియోజవర్గంలో ఒక్క ల్యాండ్ మార్క్ అభివృద్ధి పనులు చేశారనా అని ప్రశ్నించారు. భీమవరం మరింత అభివృద్ధి చేయాలి. భీమవరం ప్రాంత ప్రజలకు మరింత సేవలు అందజేయాలని సంకల్పంతో నేను మంత్రి పదవి కూడా వదులుకుని జిల్లా కేంద్రం తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజలు అశీస్సులు ఉంటే పదవులు వస్తాయి కాని జిల్లా కేంద్రం ఒకసారి మాత్రమే వస్తుందని ఆలోచనతో భీమవరం జిల్లా కేంద్రం చేయడం జరిగిందన్నారు. భీమవరంలో తాను చిత్త శుద్ధితో పనిచేసి ప్రజలకు మేలు చేసిన వాటిలో కొన్ని ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రైల్వే అండర్ టన్నెల్స్ ను కేంద్ర రైల్వే సహకారంతో నిర్మించడం జరిగిందన్నారు. తాగునీటి సమస్యకు పరిష్కారించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే లక్ష్యంతో సుమారుగా 15 వేల మందికి పేదలకు ఇళ్ల స్థలాలు అందజేశామన్నారు. దాదాపు రూ. 130 కోట్లు రోడ్లు, డ్రెయిన్లు, భవనాల నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. తాడేరు వంతెన నిర్మాణం చేయడం, కొత్త మాస్టర్ ప్లాన్ తీసుకురావడం జరిగిందన్నారు. అప్రోచ్‌లకు రూ. 36 కోట్లు నిధులు తీసుకువచ్చి టెండర్లు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు.100 పడకల ఆస్పత్రి నిర్మాణంలో ఉందన్నారు. మరోసారి తనకు అకాశం కల్పిస్తే భీమవరంలో చేయాల్సిన శాశ్వత అభివృద్ధి పనులు చేసి చూపిస్తానన్నారు. మోటర్ సైకిల్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అందుబాటులో ఉండి మెకానిక్స్‌కు ఏ సమస్య ఉన్న, ఏపని ఉన్న మీలో ఒకడిగా ఉండి పరిష్కరిస్తాన్నారు. అలాగే అసోసియేషన్ భవనం నిర్మాణానికి కూడా తాను పూర్తి సహయ సహకరం అందజేస్తానని తెలిపారు. అలాగే తనకు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తోటభోగయ్య, కామన నాగేశ్వరరావు, మోటార్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పట్టణంలోని మెకానిక్స్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జోరు.. టీడీపీ బేజారు

వీరవాసరం: రాజకీయ చైతన్యం కలిగిన నియోజకవర్గాల్లో ఒకటిగా నిలిచే భీమవరంలో వైఎస్సార్ సీపీ జోరు కన్పిస్తోంది. అదే సమయంలో టీడీపీ, జనసేన మధ్య సమన్వయ లోపంతో ఆయా పార్టీల్లో బేజారుతనం స్పష్టమౌతుంది. వీరవాసరంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. గ్రామంలోకి వచ్చిన ఆయనకు అడుగడునా ప్రజలు బ్రహ్మరథం పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు రెట్టింపు అవుతాయన్నారు. ముఖ్యంగా భీమవరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, వీరవాసరంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కరోనా కారణంగా ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కొంత వరకు అభివృద్ధి పనులకు ఇబ్బందులు కలిగినా కరోనా అనంతరం అభివృద్ధి పనులను వేగవంతం చేశామన్నారు. కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోతుందన్నారు. ఆ కూటమి హయాంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందే అవకాశం లేదని ఎమ్మెల్యే శ్రీనివాస్ స్పష్టం చేశారు. కాబట్టి జరగబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన తలతాడితిప్ప గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూకల కనకారావు, కడలి ధర్మారావు, సికిలే మంగతాయారు, వీరవల్లి కనక ఉషారాణి, బోను జ్యోత్స్న దేవి, నేతల జ్ఞాన సుందరరాజు, బొంతు రమేష్, కందుల సురేష్, మద్దాల అప్పారావు, వీరవల్లి రాధాకృష్ణ, పాలా నాగరాజు, మద్దాల సత్యనారాయణ మూర్తి, మద్దాల బాబి, పాలా లక్ష్మికుమారి, అమిరపు శర్మ, బాజింకి రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అమిత్ షా పర్యటన రద్దుతో కూటమి డీలా

- శనివారం భీమవరంలో జరగాల్సిన రోడ్ షో రద్దు
- లబ్ధి పొందుదామని ఆశించి భంగపడ్డ నేతలు

భీమవరం: భీమవరంలో శనివారం కూటమి అభ్యర్థులకు మద్దతుగా అమిత్ షా ఎన్నికల ప్రచారం రద్దు కావడంతో బీజేపీ, జనసేన, టీడీపీ అభ్యర్థుల్లో తీవ్ర నిరాశ ఏర్పడింది. ఎన్నికల ప్రచారంలో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి అభ్యర్థులు ఎదురీదుతుండడంతో అమిత్ షా ప్రచారంతో కొంత ఊపు తెచ్చుకోడానికి భీమవరంలో ఎన్నికల ప్రచారాన్ని ఏర్పాటు చేశారు. గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేస్తూ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది. జిల్లాలోని కూటమి అభ్యర్థులకు మద్దతుగా శనివారం అమిత్‌షా భారీ రోడ్ షో ఏర్పాటు చేస్తున్నట్లు బీజేపీ నాలుగు రోజులు కిందట ప్రకటించింది. దీనికి అనుగుణంగా పెద్ద ఎత్తున ప్రచారం కూడా నిర్వహించారు. అమిత్ షా ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమవరంలో రోడ్ షో ఏర్పాటు చేసినట్లు చెప్పడంతో భీమవరం జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) తన ఎన్నికల ప్రచారం షెడ్యూల్‌ను కూడా మార్పు చేసుకున్నారు. అమిత్ షా ప్రచారంతో భీమవరం నియోజవకర్గంలోనే కాకుండా జిల్లాలోని ఏడు అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు కలసి వస్తుందని భావించారు. ఇప్పటికే జనసేన, టీడీపీ, బీజేపీ నాయకుల మధ్య మనస్పర్థలు, కొట్లాటలు, గ్రూపు రాజకీయాలు కారణంగా అంతర్మథనం చెందుతున్న కూమిటీ అభ్యర్థులు గ్రూపులను చక్కదిద్దుకోవడం, ప్రచారం నిర్వహించుకోవడం తలకుమించిన భారంగా పరిణమించింది. కూటమిలో ఏ నాయకుడ్ని నమ్మాలో తెలియక సతమతమవుతున్నారు, ప్రధానంగా ఆర్థికాంశాల్లో పార్టీ నేతలను పక్కన పెట్టి కుటుంబసభ్యులు, సొంతమనుషులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనితో తమకు ఎటువంటి ఫలాలు అందడంలేదని అనేకమంది టీడీపీ, జనసేన, బీజేపీ క్యాడర్ పక్కదారులు తొక్కుతున్నారు. ఎన్నికల ప్రచారంలో నిత్తేజంగా ఉన్న కూటమికి కొంతలో కొంత అమిత్ షా పర్యటన ద్వారా ఊపుతెచ్చుకోవాలని ప్రయత్నించారు. తీరా అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత చావు కబురు చల్లాగా చెప్పిన చందనా అమిత్ షా పర్యటన రద్దు కావడంతో కూటమి నాయకులు తీవ్ర నిరాశ నిస్ప్రహాలకు గురయ్యారు.

జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పసల కనకసుందరరావు

భీమవరం(ప్రకాశం చౌక్): పేదలకు సంక్షేమ పాలన కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పసల కనకసుందరరావు అన్నారు. భీమవరంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హమీలను 99 శాతం అమలు చేయడంతో పాటు ఇవ్వని హమీలు కూడా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. భీమవరం ఎమ్మెల్యేగా గ్రంధి శ్రీనివాస్‌ను, అలాగే నర్సాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమా బాలకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్లు గంటా సుందర్‌కుమార్, పి.అరుణ కుమారి,కె.మల్లిశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలు నీటిమీద రాతలు

- బాబును నమ్మితే నట్టేట ముంచేస్తారు
- ఉండి అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్



మండలంలోని కుప్పనపూడిలో పీవీఎల్ నర్సింహరాజును సత్కరిస్తున్న మోటుపల్లి రాజు

ఆకివీడు: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చే హామీలు నీటిమీద రాతల్లాంటివని, మాట మీద నిలబడే నైజం ఆయనకు లేదని ఉండి అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్.నర్సింహరాజు తీవ్రంగా ఆరోపించారు. ఉండి నియోజకవర్గ ప్రజల్ని ప్రలోభాలకు గురిచేసేందుకు శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భూ యజమాని హక్కు చట్టంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో భూకబ్జా కోరుల్లో చంద్రబాబు, టీడీపీ నాయకులు ముందంజలో ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములు, అటవీ, దేవాలయ భూములు, వివాదస్పద భూముల్లో జెండాలు పాతి, వాటిని అనుభవిస్తున్న వారికి చట్టం చుక్కలు చూపిస్తుందన్నారు. అడ్డగోలుగా, అక్రమంగా సంపాదించిన భూములకు లెక్కలు చెప్పాల్సిన చట్టం ఇది అని ఆయన అన్నారు. కాయకష్టం చేసి సంపాదించుకున్న బడుగు, బలహీన వర్గాలు, పేద, మధ్యతరగతి ప్రజలకు చట్టం చుట్టంలాంటిదన్నారు. అమరావతి లాంటి ప్రాంతాల్లో భూ కబ్జాలకు పాల్పడిన వారి బండారం బయటపెట్టి, సామాన్య రైతాంగానికి బాసటగా నిలుస్తుందని, వారి ఆస్తులకు భరోసా నిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో భూముల వ్యవహారం ఉందన్నారు. ప్రజల భూముల్ని కాజేసే చట్టం అయితే ఇతర రాష్ట్రాలు, దేశంలో ఎక్కడా దీనిని అమలుజేసే అవకాశం ఉండదన్నారు. ఎన్డీఏ కూటమిలో ఉన్న చంద్రబాబు చట్టంపై ఎందుకు నోరుమెదపడంలేదని పీవీఎల్ ఆరోపించారు. సామాన్య, మధ్యతరగతి, బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజలకు సెంటు భూమి ఇవ్వలేని చంద్రబాబు భూ హక్కుచట్టం గురించి మాట్లాడే హక్కులేదని పీవీఎల్ ధ్వజమెత్తారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద, వెనుకబడిన వర్గాల ప్రజలకు 32 లక్షల మందికి ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చారన్నారు. ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.1.80లక్షలు నిధులు సమకూర్చారన్నారు. పేదల స్వంత ఇంటి కల నెరవేరడంతో చంద్రబాబు కూటమికి కళ్ల చెదిరిపోతున్నాయన్నారు. చంద్రబాబు బూటకపు మాటల్ని నమ్మవద్దని ఆయన హితవు పలికారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం



పెన్నాడలో ఓట్లను అభ్యర్థిస్తున్న నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు



కుప్పనపూడి గ్రామంలో పలు చోట్ల నరసింహరాజుకు హారతులు పడుతున్న దృశ్యం

పాలకోడేరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. నన్ను గెలిపించండి.. మీ అందరికి అందుబాటులో ఉంటా.. పిలిస్తే పలుకుతానంటూ శుక్రవారం పెన్నాడలో నిర్వహించిన ప్రచారంలో పీవీఎల్ నరసింహరాజు ఓటర్లకు భరోసా ఇచ్చారు. పెద్దెత్తున నిర్వహించిన ర్యాలీలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు అంటూ నినాదాలు చేశారు. పలు చోట్ల పీవీఎల్ ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. జగనన్న అమలు చేసిన పథకాలు అన్నీ మహిళలకే అమలు చేశారని తెలిపారు. ఎక్కడకు వెళ్లినా మేమంతా మీ వెంటనే ఉంటామని నాకు భరోసా ఇస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో పీవీఎల్ గెలుస్తారు

జిల్లాలోనే పీవీఎల్ నరసింహరాజు అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఎమ్మెల్సీ కవురు శ్రీనవాస్ స్పష్టం చేశారు. పెన్నాడలో జరిగిన వైఎస్సార్‌సీపీ ప్రచార ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తాను ఈ నియోజకవర్గంలో గడప గడపకు తిరిగినప్పుడు ప్రజలు పీవీఎల్‌పై నమ్మకం పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌చిల్లా అనూష, మాజీ సర్పంచ్ మంతెన సుబ్రహ్మణ్యం రాజు, నారాయణరాజు, గొట్టుముక్కల గోపాలకృష్ణరాజు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, ఎంపీటీసీ ఆరేపల్లి పెద వెంకటస్వామి, డాక్టర్ డీఆర్ స్వర్ణలత పాంద్రంకి శ్రీను, ఇంటి బాబులు, నాగలక్ష్మీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుప్పనపూడిలో హోరెత్తించిన పీవీఎల్ భారీ ప్రచారం

ఆకివీడు: మండలంలోని కుప్పనపూడి గ్రామంలో వైఎస్సార్ సీపీ ప్రచారం శుక్రవారం హోరెత్తించింది. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచారంలో పాల్గొన్నారు. తాళ్ళకోడులో కొత్తగా ఏర్పడిన జగనన్న కాలనీలో ప్రచారం ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగింది. కాలనీవాసులు ఆనందంతో చేతులు ఊపుతూ మేమంతా మీకే మద్దతు తెలుపుతున్నామని తెలియజేశారు. ప్రచారం వాహనంలో ఉండి అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఎఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతా రామయ్య, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మెంటే లక్ష్మణరావు, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీలు ప్రచారంలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ ఓటు అభ్యర్థించారు. పలు చోట్ల మహిళలు వాహనాన్ని ఆపి హారతులు పట్టారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ పేదలకు 30 ఏళ్లుగా ఇవ్వలేని ఇళ్ల స్థలాలు తన హాయంలో పట్టాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించుకొనేందుకు రూ.1.80లక్షలు సహాయం అందజేశామన్నారు. పేదల సొంతంటి కలను జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని, ఆయన కలను ప్రజలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకల సత్యనారాయణ, కట్రెడ్డి సత్యనారాయణ, మోటుపల్లి సూర్యనారాయణ, నంద్యాల శివన్నారాయణ, చిట్టిబొమ్మ లక్ష్మీనారాయణ, బంటుమిల్లి సురేష్, యాళ్ళ రవి, పన్నాసి వెంకన్న, నారిన అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

కూటమి జెండాలో 'కమలం'కు దక్కని చోటు



ఉండి: ఉండిలో శుక్రవారం చంద్రబాబు పర్యటన సందర్భంగా కూటమి నాయకులే కాదు కార్యకర్తలు సైతం బీజేపీకి పెద్దగా చోటివ్వలేదు. పార్టీ కార్యకర్తలు పట్టుకున్న జెండాల్లో కానివ్వండి.. నాయకుల ఉపన్యాసాల్లో కానివ్వండి ఎక్కడా బీజేపీ ఊసే ఎత్తలేదు. అంతేకాకుండా కూటమి పేరు చెప్పి తయారు చేసిన పార్టీ జెండాల్లో ఎక్కవగా టీడీపీ, జనసేనలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చారు.. కమలం పార్టీకి చోటు కల్పించలేదు. టీడీపీ నాయకులకు తయారు చేయించి వారి పార్టీ కార్యకర్తలతో పాటు జనసేన కార్యకర్తలకు ఇచ్చిన జెండాల్లో బీజేపీకి కనీస మర్యాద ఇవ్వకుండా చేయడంపై కమలం కార్యకర్తలు సైతం ముఖం చిన్నబుచ్చుకుంటున్నారు. చంద్రబాబు అవసరం కోసం బీజేపీని అడ్డుపెట్టుకుంటున్నారు తప్ప.. తమపార్టీకి కనీస గౌరవం ఇవ్వలేదని మండిపడుతున్నారు. ఉండి చంద్రబాబు పర్యటన దృష్ట్యా బీజేపీ పార్టీకి ప్రాధాన్యత అస్సలు ఇవ్వకపోవడంతో పాటు ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మను కేవలం పరిచయం మాత్రమే పరిమితం చేశారు.. ఆయనను గెలిపించాలని కనీసం రెండు మాటలు కూడా చంద్రబాబు మాట్లాడకపోవడం గమనార్హం.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

భీమవరం అర్బన్: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గత 58 నెలల్లో అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా ప్రజా పాలన చేశారని ఫ్యాన్ గుర్తుకే ఓటేసి సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ అన్నారు. భీమవరం మండలంలోని దిరుసుమర్రు గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతుగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తెలి జోషఫ్ రవికుమార్, కేతా నాగమణి, అల్లూరి నరసింహరాజు, శ్రీను పాల్గొన్నారు.

దళితులను అణచివేసిన నియంత చంద్రబాబు



ఎన్నార్పీ అగ్రహారంలో పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న పుష్పరాజ్

ఉండి: దళితుల ద్రోహి చంద్రబాబు అని, దళితులు చేసిన పోరాటాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలని చూసిన నియంత చంద్రబాబు అని మాలమహానాడు రాష్ట్రాధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ విమర్శించారు. శుక్రవారం మాలమహానాడు వ్యవస్థాపకుడు పీవీ రావు 75వ జయంతిని పురస్కరించుకుని ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుష్పరాజ్ మాట్లాడుతూ దళితుల ఐక్యత కోసం పీవీ రావు ఆధ్వర్యంలో మహా ఉద్యమాన్ని చేపట్టిన లక్షలాది మంది దళితులను చంద్రబాబు లాఠీలతో కొట్టించి, బాష్పవాయువు ప్రయోగించి, గుర్రాలతో తొక్కించారని అన్నారు. ఆ ఘటనలో ఇద్దరు మరణించగా వందలాది మంది కాళ్లు చేతులు విరగ్గొట్టుకుని ఎన్నో ఇబ్బందులు అనుభవించారన్నారు. ఆ ఘటనలో పీవీ రావుకు సైతం తీవ్ర గాయాలుకాగా ఆయన జీవితం చాలా ఇబ్బందులకు గురైందని గుర్తు చేశారు. పీవీ రావు స్ఫూర్తితో దళితుల ఐక్యతకు పోరాటాలు సాగిస్తామని పుష్పరాజ్ తెలిపారు. తమకు ఎవరైతే గౌరవం ఇస్తారో.. వారిని మేమంతా గౌరవిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు నేతల సువర్ణరాజు, నేతల సాల్మన్‌రాజు, తొర్లపాటి భాగ్యరాజు, మేడిది సాయిజగన్నాద్, చిల్లే రాజ్‌కుమార్, దిడ్ల సాల్మన్‌రాజు, కొక్కిరిగడ్డ క్రాంతి, దాసరి జాన్‌బాబు, కోరం రాహుల్, యరగపాటి నాని తదితరులు పాల్గొన్నారు.